కథ

వీరేశం జేబులోంచి సెల్‌ఫోన్ తీసి.. కొన్ని నంబర్లు ప్రెస్ చేశాడు.

ఫోన్ రింగవుతున్నది.

అవతలి వైపు ఫోన్ ఎత్తగానే..

''హలో.. డాక్టరమ్మా!'' అన్నాడు.

''ఆ.. హలో! వీరేశమా?'' అడిగింది డాక్టర్ కాత్యాయినీ సుగంధ.

''అవును డాక్టరమ్మా! మరొక కేసు వచ్చింది. ఇద్దరా డపిల్లల తల్లి. మూడో సంతానం మగ పిల్లవాడు కావాలని అత్త, మొగుడు తెగ సతాయిస్తున్నరంట. ఆడనో, మొగనో పరీక్ష చేయాలమ్మా! ఆడపిల్ల అయితే కడుపులోంచి పిండం తీసేయాలి''.

''సరే.. సరే.. తీసుకురా!''.

''పైసలు ఎంతనో చెప్పలేదు''.

''కొత్తగా చెప్పేదేముంది? పెళ్లయిన అమ్మాయి అన్నావు కదా! అన్నీ కలిపి పదివేలు ఇమ్మను''.

''అంతనా డాక్టరమ్మా! ఆరువేలు తీసుకో!''.

''వీరేశం.. బేరాలు పెట్టకు! నా ట్రీట్‌మెంట్ గురించి నీకు తెలుసు. ఏ విధంగానూ వంక పెట్టడానికి ఉండదని! ఆరోగ్యానికి కూడా ఢోకా ఉండదని!''.. కాస్త అసహనంగానే అన్నది డాక్టర్.

''ఎర్కేగని.. ఇంకో వెయ్యి కలిపి ఏడు తీసుకో డాక్టరమ్మా!''.. ఒప్పుకొమ్మని ప్రాధేయపడ్డాడు.

''అలా కుదరదు. పోనీ తొమ్మిదివేలు ఇవ్వమను!''.. కాస్త దిగివచ్చింది.

''కూలీనాలీ చేసుకునేటోళ్ల దగ్గర వేలకు వేలు పైన ఉంటయా డాక్టరమ్మా?''.. వీరేశం వదిలిపెట్టలేదు.

''అబ్బా విసిగించకు! కృష్ణానగర్‌లో పెద్ద నర్సింగ్ హోమ్ కన్‌స్ట్రక్షన్ స్టార్ట్ చేశాను. నాకు కూడా చాలా డబ్బులు అవసరం ఉంటాయి కదా వీరేశం!''.. నచ్చ చెప్పబోయింది.

''ఇప్పటికి ఎందర్ని నీ దగ్గరికి తీసుకరాలేదు. అందరినీ ఒకేలా చూస్తే ఎట్ల!? ఇసొంటోళ్ల దగ్గర కొంచెం తగ్గాలె డాక్టరమ్మా!''.. పట్టుపట్టాడు వీరేశం.

''సర్లే! ఎనిమిదివేలు తెమ్మని చెప్పు. ఇంక తగ్గించకు''.. కరాఖండిగా చెప్పేసింది.

''అలాగే డాక్టరమ్మా!''.. అనగానే అవతలి వైపునుంచి ఫోన్ డిస్‌కనెక్ట్ అయ్యింది.

అబార్షన్ చేయించుకునే యువతులకు – డాక్టర్ కాత్యాయినికి మధ్య వారధిలా పనిచేస్తుంటాడు వీరేశం. కమిషన్‌గా డాక్టరమ్మ ఒక వేయి రూపాయలు అతనికిస్తుంది.

* * *

భర్తకు రెండోసారి కాల్ చేసింది కాత్యాయినీ సుగంధ.

అవతలి వైపునుంచి ఈసారి ఫోన్ లిఫ్ట్ కాగానే ఆనందాన్ని వ్యక్తపరుస్తూ..

''శ్రీవారూ! కంగ్రాచ్యులేషన్స్!'' అంటూ తన భర్త కమల్‌నాథ్ కులకర్ణికి విషెస్ చెప్పింది.

భార్య సంతోషాన్ని షేర్ చేసుకుంటూ..

''సేమ్ టూ యూ! మై డియర్ లవ్..'' అంటూ బదులిచ్చాడు కమల్‌నాథ్ ఉత్సాహంగా.

''నేను చెప్పకముందే తమరికెలా తెలిసింది?''.. బోలెడు ఆశ్చర్యపోయింది సుగంధ.

''పిచ్చిమొద్దూ! నువ్వు నాకు చెప్పినా, నేను నీకు చెప్పినా.. ఆ ఆనందకరమైన క్షణాలు మనిద్దరికీ చెందినవై ఉంటాయి కదా!'' అన్నాడు హాయిగా నవ్వేస్తూ.

''యూ స్మార్ట్!''.

''ఇంతకూ విషయమేంటో చెప్పనే లేదు!''.

''ఇప్పుడే కన్‌ఫర్మ్ అయ్యింది! మనం భార్యాభర్తల నుంచి ఒక మెట్టు పైకి ఎక్కేశాం. తల్లిదండ్రులం కాబోతున్నాం''.. అంటుంటే, ఆనందంతో ఆమె గొంతు వణుకుతున్నది.

''వావ్! వాట్ ఏ గుడ్ న్యూస్! వెరీ హాపీ డియర్!'' అంటూ తను కూడా ఎగ్జయిటింగ్‌గా ఫీల్ అయ్యాడు.

''సేమ్ విత్ యూ!'' అంటూ నవ్వింది.

''ఇకనుంచి డాక్టర్‌గారు అన్ని విషయాల్లో చాలా కేరింగ్‌గా ఉండాలన్న మాట''.

''ష్యూర్!''.

''సో.. డాక్టరమ్మగా నర్సింగ్ హోమ్‌లో సమయాన్ని తగ్గించుకోవాలి. అమ్మగా బిడ్డ యోగక్షేమాల గురించి ఆలోచించడం మొదలుపెట్టాలి'' అన్నాడు క్యాజువల్‌గా.

''ఏం చేసినా, ఎంత సంపాదించినా పుట్టబోయే బిడ్డ కోసమే కదండీ!'' అన్నదామె.

''కావచ్చు. కానీ కాత్యా.. నాకెందుకో నువ్వు చేస్తున్నది నచ్చడం లేదు. ప్లీజ్.. ఇకనుంచైనా నీ.. బిజినెస్ ఆపేసెయ్!'' అన్నాడు.

'ప్రాక్టీస్' అనడానికి మనసొప్పక..

భార్య బదిలివ్వక పోయేసరికి ఆమె మూడ్‌ను అర్థం చేసుకున్న వాడిలా మాట మార్చేశాడు.

''అయ్యో! డాక్టర్‌గారికి పుట్టబోయే శిశువు యోగక్షేమాల గురించి నేను జాగ్రత్తలు చెప్పడమేంటి?''.

''చాలు చాల్లెండి! తమరి ఆజ్ఞానుసారం మన బేబీతోనే రోజంతా గడిపేస్తాను. సరేనా? అయినా అందుకింకా బోలెడు టైముందిగా!''.

''అవుననుకో!''.

''బయట పేషెంట్స్ వెయిట్ చేస్తున్నారు. రిపోర్ట్స్ రాగానే కాల్ చేశాను. ఇంటికి వచ్చాక తీరిగ్గా మాట్లాడుకుందాం. బైబై!'' అంటూ ఫోన్ పెట్టేసింది.

* * *

నర్సు లోపలికి వెళ్లడానికి అనుమతించగానే.. తన కూతురిని వెంటపెట్టుకొని విచార వదనంతో ఒక మధ్యవయస్కురాలు కన్సల్టింగ్ రూమ్‌లోకి అడుగుపెట్టింది.

డాక్టర్ కాత్యాయినీ సుగంధ కనిపించగానే.. రెండు చేతులెత్తి నమస్కారం చేసిందావిడ.

వాళ్లు తనకు ఎదురుగా కూర్చోగానే..

''ఏంటి ప్రాబ్లం? చెప్పమ్మా!'' అడిగింది కాత్యాయిని.. ఆ మధ్య వయస్కురాలిని.

వెంటవచ్చిన అమ్మాయి వంక తీక్షణంగా చూస్తూ..

''ఇది నా కూతురమ్మా! ఎవడితోనో కడుపు చేయించుకుంది. ఈ గండం నుంచి ఎలాగైనా మీరే కాపాడాలి''.. మరోమారు చేతులెత్తి దండం పెట్టింది.

''ఇరవై ఐదు వేలు అవుతుంది. ఓకే కదా!''.. ఠకీమని చెప్పింది డాక్టర్ కాత్యాయినీ సుగంధ.

పెదవి విప్పబోయిన ఆ తల్లికి అవకాశం ఇవ్వకుండా..

''నాకీ అబార్షన్ ఇష్టం లేదు!''.. తలదించుకుని కూర్చున్న ఆ అమ్మాయి సర్రున తలెత్తి, తన నిరసనను వ్యక్తపరిచింది.

''నువ్వొక కుంతీదేవివి. ఆ పనికి మాలినోడు పెళ్లి కాకుండానే బిడ్డను వరమిచ్చాడు. పిచ్చి వాగుడు ఆపి.. నోర్మూసుకొని కూర్చో!''.. ఎదురుగా డాక్టర్ ఉన్నదన్న విషయమే మరిచి, కూతురి మీద గట్టిగా అరిచింది తల్లి.

డాక్టరమ్మకు రెండు చేతులెత్తి దండం పెడుతూ..

''ప్లీజ్.. డాక్టర్! భ్రూణహత్య నాకిష్టం లేదు. ఇందులో మా ఇద్దరి తొందరపాటు ఉంది. వాడెవడో అవసరం తీరాక పెళ్లి చేసుకోలేక పోయినంత మాత్రాన.. నేనీ బిడ్డకు తల్లిని కాకూడదా? పెళ్లి కాకుండా నేను సింగిల్ పేరెంట్‌గా బతకకూడదా?''.. ఆత్మవిశ్వాసంతో ప్రశ్నించింది ఆ లేత వయసు అమ్మాయి.

''మన కుటుంబం పరువు – ప్రతిష్ఠ మంట కలపడానికి కాకపోతే

# ఫెటిసైడ్

ఎనుగంటి వేణుగోపాల్

9440236055

